విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 05, జనవరి 2023

ప్రజలకు అందుబాటులో ఉంటాం

విశాలాంధ్ర-రాప్తాడు : మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్ఐ పీవై అన్నారు. రాప్తాడు ఎస్ఐగా పనిచేస్తున్న బి.రాఘు వరెడ్డిని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ చేసి అక్కడ నుంచి నార్పల పోలీసు స్టేషనుకు అటాచ్ చేశారు. అదేవిధంగా బుధ వారం రాప్తాడు ఎస్ఐగా ఆంజనేయులు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్ఐకు ఏఎస్ఐలు శ్రీరాంనాయక్, గోవిందు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిలదీసేందుకు ప్రతి ఒక్కరు సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడేందుకు ప్రతి ఒక్కరు మండల స్థాయి నుంచి గ్రామాలు పట్టణ వార్డులలో సిపిఐ శాఖ సమావేశాలు ఏర్పాటు చేసి సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్,

ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య,ఏఐటీయూసీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి.సి కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,సిపిఐ మహిళా సమాఖ్య నియోజవర్గం కార్యదర్శి రామానుజనమ్మ ,సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్, పుల్లయ్య, నాగేంద్ర,లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పనిసరి

విశాలాంధ్ర-ఉరవకొండ: రబి సీజన్లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాఫ్ బుకింగ్ కచ్చితంగా చేయించు కోవాలని ఉరవకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మజ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ మండల రేణుమాకులపల్లి రైతు రామకృష్ణారెడ్డి సాగు చేసిన కుసుమ, పప్పుసెనగ తదితర పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న రైతులందరికీ వంద శాతం ఈ క్రాప్ట్ నమోదు చేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ క్రాప్ బుకింగ్ చేయించు కోవడం వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలకు,అతివృష్టి,అనావృష్టి జరిగినప్పుడు ప్రభుత్వ అందించే సహాయ సహకారాలకు అర్హులవుతారని సూచించారు. గ్రామ సిరికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర బొమ్మనహాళ్:దళారులను నమ్మి వారు నిర్ణయించిన ధరలకే రైతులు ధాన్యం విక్రయించి మోసపోవద్దని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ నీలమయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్, గౌనూరు గ్రామాల వద్ద ఉన్న వరి ధాన్యాలను

ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ సోసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తామని, ఆసక్తి గల రైతులు సోసైటీని సంప్రదించి రైతుల పేర్లు నమోదు చేయించి వరి ధాన్యం విక్రయించాలని తెలిపారు. ఒక ఎకరాకు 25 క్వింటాళ్లు వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యాన్ని రూ. 2,060, బి గ్రేడ్ రకం దాన్యాన్ని రూ. 2,040లు ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పారు. తహశీల్దార్ శ్రీనివాసులు, రాయదుర్గం సబ్ డివిజన్ కోఆపరేటర్ చంద్రమోహన్, సీఈఓ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో ట్యాంకును నిర్మించడం ప్రమాదకరం

విశాలాంధ్ర-గుంతకల్లు : ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణం విద్యార్థుల క్రీడా మైదానంలో మంచినీటి ట్యాంకును నిర్మించడం వల్ల విద్యార్థులకు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని బుదవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల తాహసిల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్

మాట్లాడుతూ పామిడి మండలంలో ఎద్దులపల్లి రోడ్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణం విద్యార్థుల క్రీడా మైదానంలో మంచి నీళ్ల ట్యాంకను నిర్మాణం చేపట్టడం వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని తక్షణం ట్యాంక్ నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీ ప్రసాద్, రవీంద్ర ,దేవా, సునీల్, మనీ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర యూనిట్లను గ్రౌండింగ్ చేయండి

విశాలాంధ్ర -బ్యూరోఅనంతపురము: జిల్లాలో మత్స్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మంజూరు చేసిన 42 ఫిష్ ఆంధ్ర యూనిట్లను త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి స్థానిక కలెక్టరేట్ వద్దనున్న ఫిష్ ఆంధ్ర యూనిట్టును సందర్శించారు. ఇప్పటివరకూ జిల్లాలో 6 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నాటికి కనీసం 14 ఫిష్ ఆంధ్రా యూనిట్లను గ్రౌండింగ్ చేయడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఫిషరీస్ డీడీ శాంతి, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పక్కీరయ్య, ఫిష్ ఆంధ్ర నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు ఆరోగ్య సేవలపై అవగాహన

విశాలాంధ్ర-విడపనకల్లు : మండలం పరిధిలోని పాల్తూరు ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు మాత శిశు ఆరోగ్య సేవలోపై గర్భవతులకు ముఖ్య సూచనలు అందించేందుకు గాను భారత ప్రభుత్వం వారు కిల్కారి సేవలు ఈ నెంబర్ ద్వారా 0124458000 ఈ వాయిస్ కాల్స్ అందింపబడుతుంది. ప్రతి ఆశ కార్యకర్త ఈ నెంబర్ గురించి గర్భవతులకి తెలియజేయాలనిఆరోగ్య సూత్రాలు సూచనలు పాటించడం ద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ అరుణ కుమారి తెలిపారు పీహెచ్ఎన్ అరుణ్ కుమారి జాఫర్ ఎంపిహెచ్ఓ సుధాకర్ డీఈవో,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారు

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకోరిందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కసాపురం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకున్నారాఅని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండల ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీవో జాషువా,ఈఓఆర్డి బరన్ సాహెబ్ ,ఏపిఓ సాలయ్య,పంచాయతీ సెక్రటరీ రామలింగ ,మాజీ సర్పంచ్ తిక్క స్వామి,మనోహర్, గంతుల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఉత్పత్తులకు మంచి రోజులు

విశాలాంధ్ర-శెట్టూరు : రైతు సోదరులు ఆలోచించి సేంద్రీయ సాగు వైపు మళ్లాలి ఏ డి ఏ ఎల్లప్ప పేర్కొన్నారు బుధవారం స్థానికంగా ఉన్న ఆర్ బి కే సెంటర్లో సిబ్బందికి పొలంబడి కార్యక్రమం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ లక్ష్మీదేవి ఏడిఏ ఎల్లప్ప, హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఆధునిక పద్ధతులను అవలంబించి. ఖరీఫ్ సాగుకు వెళ్లే రైతులు నూతన పద్ధతుల గురించి ఆలోచించాలని, చిరుధాన్యాల సాగును ఆహ్వానించాలని సూచించారు అనంతరం అయ్యగార్లపల్లి గ్రామంలో పొలంబడి నిర్వహించారు. వ్యవసాయ అధికారి సంధ్య కుమారి, ఆంజనేయులు, డియర్ సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాసులు, ఆర్ బి కే సిబ్బంది వీరాంజనేయులు, అనిల్, ఆమని,రమణ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్య పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీ సాయి లక్ష్మి అపార్ట్మెంట్ సమీపంలో బుధవారము నూతన డ్రైన్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. మొదటగా నూతన డ్రైన్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నేవారిపల్లి ప్రజలు డ్రైనేజ్ సమస్య ఉందని తమ దృష్టికి తెచ్చారు. దీంతో తమ ప్రభుత్వం ద్వారా దాదాపు 18 లక్షల రూపాయలు విలువ గల డ్రైన్ల పనులను ప్రారంభించామన్నారు. జడ్పీటీసీ కురువ వెంకట రమణమ్మ, కురువ రామ్ శేఖర్ యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్, ఆలూరు రామేశ్వర్ రెడ్డి, వంగనూరు సూర్యనారాయణ రెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SIRA
MC. NO: 35/2022
PETITIONER : G.H.Bindushree
V/S
RESPONDENT: G.Anjaneyalu S/O K.Gangappa Aged about 38 years, R/at Pilligondalu, Rolla Mandal, Madakasira Taluk, Ananthapura Dist. A.P
COURT NOTICE
Whereas the petitioner has file the petition PETITION U/SEC 13(1) (ia) (ib) OF HINDU MARRIAGE ACT 1955: for decree of DIVORCE on the file of the Senior Civil Judge at Sira, You are hereby summoned to appear before this court either in person or through Advocate on **01/02/2023 at about 11 'O clock,** in default of your appearance the matter will be decided as EX-PARTE.
By order of the court
Sd/- Sheristedar(Admin)
Civil Judge (S.D) Court SIRA
H.VEERANNA
ADVOCATE FOR PETITIONER
SIRA-572137 Tumkur District Karnataka State.

అప్రజాస్వామిక జీవోను రద్దుచేయాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్రంలో ప్రదర్శనలు,సభలు,ర్యాలీలను నియంత్రించేందుకు సీఎం జగన్ కుట్రపన్నాడని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అప్రజాస్వామిక జీవో ను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆపార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ కూడలిలో జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కే చీకటి జీవో ను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు.గతంలో ఈస్ట్ ఇండియా పేరుతో వ్యాపారం కోసం భారత దేశంలోకి జొరబడిన బ్రిటిష్ పాలకులు 1858 లో అధికారం చేపట్టి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 1861 ని తీసుకువచ్చారని అయితే అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆమోదించలేదని గుర్తు చేశారు.అందులో ఇమిడిఉన్న 30 యాక్ట్ ను మరింత పదును పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు చీకటి జీవో ను తీసుకు వచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు కేవలం కందుకూరు, గుంటూరు తొక్కిసలాటలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని 19/1 జీవో ను తీసుకు రావడం సీఎం దౌర్జన్యానికి పరాకాష్ట అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రమణ, రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర,నాయకులు ఎల్లుట్ల నారాయణ స్వామి, చాంద్ బాష,రమణయ్య, రజాక్, జానకి,కుర్శిద బేగం, కుల్లాయ్ స్వామి, మున్నా, మల్లికార్జున తోపాటు ఆపార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూడేరు : జీవో నెంబర్ 18 61 రద్దు చేయాలని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం ముందు జీవో ప్రతులను నాయకులు దహనం చేశారు. సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు రమణప్ప. జిల్లా కమిటీ సభ్యులు రమణ. తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్ మండల. మండల సహాయ కార్యదర్శి నబి రసూల్ నాయకులు కాసిం పీరా, ఉచ్చీరప్ప. తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు తనకల్లు మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 1861 పోలీస్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని యాక్ట్ సంబంధించిన జీవో కాగితాలను అంబేద్కర్ కూడలిలో దగ్ధం చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఇక్బాల్ సహాయ కార్యదర్శి కరిముల్లా మస్తాన్ వలి రవీంద్ర నాయక్ రామాంజులు పాల్గొన్నారు.

రాయదుర్గం : సమావేశాలకు సభలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ విడుదల చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున పట్టణంలోని వినాయక కూడలి వద్ద నెంబర్ వన్ జీవో పత్రాన్ని దగ్ధం చేశారు. ఊరికి దూరంగా ప్రజలతో సంబంధం లేకుండా సభలు జరుపుకోవాలని అనడం సబబు కాదన్నారు.ప్రధానమైన పట్టణాల్లో సభలు జరుపుకోవడానికి అవసరమైన మైదానాలను ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున సహాయ కార్యదర్శి గురుస్వామి ఏఐఎస్ఎఫ్.నాయకులు అంజి. సుధీరు.వనూరు స్వామి మహేష్. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.హరి గోపాల్. రూపేష్. మారన్న తదితరులు పాల్గొన్నారు

గుంతకల్లు : బ్రిటిష్ పరిపాలనలో జరిగిన పోలీస్ యాక్ట్ లు,సెక్షన్లను మళ్లీ అమలుపరుస్తు అప్రోజాస్వామ్యానికి అద్దం పడుతూ ఆ జీవో ను తీసుకురావడం దుర్మార్గమని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి విమర్శించారు.బుదవారం సీపీఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో సీపీఐ నారకులు అంబేత్కర్ కూడలి వద్ద మైన్ రోడ్డును దిగ్బందనం చేసి నిరసన చేపట్టారు.అనంతరం ఆ జీవో పత్రాలను దగ్ధం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అద్యక్షత వహించిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య,ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సురేష్ ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పీసీ కుల్లాయప్ప,సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.దేవేంద్ర,మహిళా సమాఖ్య నియోజికవర్గం కార్యదర్శి రామంజినమ్మ,సీపీఐ నాయకలు బాబా ఫక్రుద్దిన్ ,పుల్లయ్య,నాగేంద్ర,నందు,లక్ష్మినారాయణ,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులను కాల రాస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అరాచక పాలనలో పౌరుల హక్కులను అడుగడుగున కాలరాస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన రాయదుర్గం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడును తన సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజలను కలుసుకోకుండా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన నెం:01 జీ.ఓ.ను అడ్డుపెట్టుకొని చంద్రబాబు సొంత నియోజకవర్గంలో సభలు పెట్టకుండా, ప్రజలను కలవకుండా ఆంక్షలు విధించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నిన్నటి రోజు విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీకి జీ.ఓ నెం: 01 ఎందుకు వర్తించదని ఆయన ప్రశ్నించారు. పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, కురుబ హనుమంతు, వార్డు ఇంఛార్జీ రామంజి, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కద్దిపూడి మహబూబ్ బాషా, బీసీ సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్,వేణు, మాజీ కౌన్సిలర్లు సుమలత, వై.వెంకటేశులు, ఎస్సి సెల్ మల్లి, నాగయ్య, ఖైదీ వెంకటేశులు, కావలి రవి, పైతోట అంజి, బుదూరు తిప్పేస్వామి, కొండాపురం శ్రీనా, కెడిమి తిప్పేస్వామి, కరెన్న, భజంత్రీ కృష్ణ, యువత ఆశోక్, దాసరి సత్తి, పాల్గొన్నారు.

విశాలాంధ్రబ్యూరో అనంతపురం: జీవో నెంబర్ ప్రతులు దగ్ధం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి జారీచేసిన జీవో నెంబర్ వన్ ప్రతులను మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. బుధవారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రజాక్ నగర్ లో ప్రభుత్వం నిన్న జారీచేసిన జీవో ప్రతులను దగ్ధం చేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం చెత్త పన్ను వసూళ్లతో ప్రజల రక్తాన్ని జలగల్ల పిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ విమర్శించారు బుధవారం పట్టణంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి జగన్ ప్రజా వ్యతిరేక విధానాల పరిపాలనపై ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్,యువ నాయకుడు అనిల్ గౌడ్,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు కేశప్ప,వాల్మీకి రాము,కసాపురం రంజాన్ ,బందా నవాజ్ ,చికెన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోంది

విశాలాంధ్రబ్యూరో అనంతపురం రాష్ట్రంలో సీఎం జగన్ పరిపాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం, అక్కడ పోలీసులు చేత దౌర్జన్యాలు చేయడంపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా అని నిలదీశారు. ఒక మాజీ ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలో పర్యటిస్తుంటే ఇన్ని ఆంక్షలు విధిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గానికి వెళ్లేందుకు పోలీసులు ఎందుకు అనుమతి ఇవ్వరని, ప్రచార రథాలను కూడా అడ్డుకొని డ్రైవర్లని అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబుకు రక్షణగా, మద్దతుగా వచ్చిన టిడిపి శ్రేణులపై పోలీసుల చేత అమానుషంగా దాడులు చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు పర్యటనలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని సీఎం జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా చీకటి జీవోలు తీసుకొస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ అనుమతి లేనిదే ర్యాలీలు, సభలు నిర్వహించరాదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, తాను అధికారంలోకి వచ్చాక ఇతరులెవ్వరు ప్రజల్లోకి వెళ్ళకూడదు అనే విధంగా శాసిస్తున్నారని విమర్శించారు. అనుమతి లేనిదే రాష్ట్రంలో పర్యటనలు,సభలు నిర్వహించకూడదని చెప్పడం నియంతృత్వమన్నారు. రాష్ట్రప్రజలు జగన్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారని,వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ఇప్పటికైనా ఆ చీకటి జీవోను వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ పాత్రికేయుల సమావేశం లో పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ గార్లతో పాటు హిందూపురం పార్లమెంటు తెలుగు మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, ఆత్మకూరు మండల తెదేపా కన్వీనర్ బోయ శ్రీనివాసులు పాల్గొన్నారు..

పింఛన్లు పంపిణీ



విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ కానుకను తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,బొంబాయి రమేష్ నాయుడు,పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదగా పెన్షన్ కానుకను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి, బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ యాడికి మండల వ్యాప్తంగా దాదాపు 250 నూతన పెన్షన్లు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, నూతన సంవత్సరం సందర్భంగా పెన్షన్ 2750 రూపాయిలుకి పెంచడం హర్షనీయం అన్నారు. ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, ఎమ్మార్వో అలెగ్జాండర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏ ఓ నాగశ్వరరెడ్డి,ఈఓ ఎర్రిస్వామి,మాజీ జడ్పీటీసీ వెంకట రామిరెడ్డి, వైస్ ఎంపీపీ హసీనా బేగం,సర్పంచ్ వందు అనురాధ, ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, గుంత తిరుపతి, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, కోటి వెంకట రాముడు వార్డ్ మెంబెర్స్ బాల పెద్దయ్య, మేకల రామచంద్ర, శ్రీధర్, పరమేశ్వరరెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్య కర్తలు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అవ్వ దేవర

విశాలాంధ్ర విడపనకల్: మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో బుధవారం దేవమ్మ అవ్వ ఊరుదేవర మహోత్సవం గ్రామస్తుల ఘనంగా నిర్వహించారు మంగళవారం రాత్రి 11 గంటలకు దేవర కార్యక్రమము పోతును బలి ఇచ్చుట బుధవారం తెల్లవారితే గ్రామంలోని భక్తుల్లారు అమ్మవారికి కుంభ ము సమర్పించుట జరిగినది దేవమ్మ అవ్వను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉండబండ గ్రామంలో జరుగుతున్న శ్రీదేవమ్మా అవ్వ దేవర కు నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ దేవమ్మ ఆలయంలో అమ్మవారి పి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిడ్డి మారయ్య. హనుమంతు గడేకల్ భీమలింగ హెచ్ పి వన్నూరస్వామి వేంకటస్వామి గోవిందు సర్పంచులు చంద్ర శేఖర్ తిమ్మరాజు జనార్దన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న బీంరెడ్డి

మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో బుధవారం దేవమ్మ అవ్వ ఊరుదేవర మహోత్సవ వైఎస్సార్సీపీ సిపి నాయకులు పి భాస్కర్ ఆహ్వానం మేరకు అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి తనయుడు జిల్లా ఖో ఖో ప్రెసిడెంట్ వై భీంరెడ్డి జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజయ్మ పాల్గొని ఆలయం నందు అమ్మావారిని దర్శించుకుని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భూమా వన్నూరస్వామి మాలింగ గడేకల్ పొంపతి రాంబాబు రేణుమాకులపల్లి సర్పంచ్ బి రామాంజనేయులు సురేష్ వ్యాసాపురం ఉలిగప్ప బుసప్ప దూదెకుంట సూరి చాబాల గురు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయం నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం తలుపుల సిపిఐ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే పద్ధతిలో ఒక కొత్త జీవో ని తీసుకొచ్చారని, జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ%శీ% అనేక కారణాలతో పింఛన్ల తొలగించాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రివ్యూ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. భూ పంపిణీలో కూడా రెవిన్యూ అధికారులు ఎమ్మెల్యేల కనుసున్నల్లో వారి రాజకీయ కార్యకర్తలకే రాస్తున్నారని,అలా కాకుండా అర్హులందరికీ భూ పంపిణీలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇషాక్, ముబారక్, మండల కార్యదర్శి ఈశ్వరయ్య, అస్సాన్, సిద్దయ్య సత్యనారాయణ అశోక్ ఖాదర్ బాషా ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు మహేంద్ర హరి రమేష్, పాల్గొన్నారు..

బాబయ్య స్వామి దర్గాకు చాదర్ సమర్పణ

విశాలాంధ్ర పెనుకొండ: బాబయ్య స్వామి దర్గాను బుధవారం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, సబ్ కలెక్టర్ కార్తిక్ లు సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి తాజ్ బాబా, సలావుద్దీన్ బాబా ఆధ్వర్యంలో ఫకీర్ల జల్సాలతో ముఖ్య అతిథులకు ముస్లిం సాంప్రదాయ రీతిలోఘనస్వాగతం లభించింది. అనంతరం సందల్ మహల్ నుండి చాదర్ ను ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గా సమాధికి సమర్పించి ప్రత్యేక దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా పెనుకొండ బాబాయ్య దర్గా విరజిల్లుతోందని తెలిపారు. వందల సంవత్సరాల క్రితం బాబయ్య స్వామి తన మహిమలతో మరియు సూఫీ తత్వ ఉపన్యాసాలతో దైవ చింతన వైపు భక్తులను ఆకర్షింప చేసినట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 750వ వార్షిక గంధము, ఉరుసు ఉత్సవ వేడుకల భాగంగా పీఠాధిపతి తాజ్ బాబా ఆహ్వానం మేరకు రావడం జరిగిందన్నారు. ఎంతో భక్తి విశ్వాసాలతో కుల మతాలకు అతీతంగా ప్రజల నుండి పూజలు అందుకుంటున్న దర్గా ఉత్సవ వేడుకలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి తనయుడు సలావుద్దీన్ బాబా నేతృత్వంలో అతిథులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణలత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ రఫీ, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, మస్తాన్ బాబా, మునిసిపల్ కమిషనర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం, రూ60 వేలు నష్టం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోగల శెట్టిపల్లి పంచాయతీ పెద్దనపల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయం గడ్డివాములు దగ్ధం రూ60 వేలునష్టం జరిగిన సంఘటన చోటుచేసుకుంది, బాధిత రైతు ఆదినారాయణ రెడ్డి, స్థానికుల తెలిపిన వివరాలు ఆ గ్రామానికి సమీపంలో ఉన్న గడ్డివాములను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అగ్నికి ఆహుతై బూడిదైందని,రూ.60 వేలు నష్టం వాటిల్లిందని బాధితులు గ్రామస్తులు తెలిపారు.తమ పశు వులకు ఇకమీదట ఒక్కగడ్డిపోచ కూడా లేనందున ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ నష్టంపై పోలీసులకు పిర్యాదు చేయగా స్పందించిన ఎస్సై శ్రీనివాసులు గ్రామంలో పలువురుతో విచారించి న్యాయం చేస్తామని చెప్పారు.

సమాచారం ఇవ్వకపోతే ఎలా తెలుస్తుంది

విశాలాంధ్ర-బత్తలపల్లి: ప్రభుత్వ పథకాలపై అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోతే ఎలా తెలుస్తుందని మండల ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గుర్రం వనజాశ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు పంపిణీ కార్యక్రమంలో కనీసం స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా మండల స్థాయి అధికారులు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. సమావేశంలో పలుసార్లు సభాదృష్టికి తీసుకొచ్చినప్పటికీ కూడా మార్పు రాలేదని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలిసి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చేద్దామని ఎంపీపీ సూచించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, గృహాలు ఇతర పథకాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు కావున క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు అక్కడే పరిష్కారానికి చేద్దామని నిర్ణయించారు. అంతకుముందు కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పంపిణీ చేశారు. పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీవో సాయిమనోహర్, జడ్పీటీసీ కోటి సుధా, వైస్ ఎంపీపీలు వెంగల్ రెడ్డి,పార్వతి, సర్పంచులు చల్లా కరుణాకర్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి జయచంద్ర రెడ్డి, ఏఈలు శివయ్య, రాజశేఖర్, రమణ, పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం జిల్లాగ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి ఎల్.ఎమ్. ఉమమోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా వారు గ్రంథాలయనికి సంబందించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయవలసింది గా గ్రంథాలయంధికారి కృష్ణయ్య కి తెలియజేసారు. అనంతరం గ్రంథాలయం యొక్క పనితీరును, అందుబాటులో ఉన్న పుస్తకములను మొదలగు సౌకర్యాలను గ్రంథాలయనికి వచ్చిన పాఠకులను అడిగి తెలుసుకున్నారు.

బాలోత్సవానికి ఆత్మీయ ట్రస్ట్ చేయుత

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ఉమ్మడి జిల్లా లో కేంద్రంగా జనవరి నెల 27, 28, 29 తేదీలలో అనంతపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే అనంత బాలోత్సవం-2023 పిల్లల పండుగకు ధర్మవరం పట్టణానికి చెందిన ఆత్మీయ ట్రస్ట్ చేయూతగా రూ.20,500 రూపాయలు ట్రస్ట్ చైర్మన్ అండ్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సేట్టిపి జయ చంద్ర రెడ్డి తరఫున ట్రస్ట్ వైస్ చైర్మన్ సూర్య ప్రకాష్ సంబంధిత చెక్కులు కమిటీ నిర్వాహకులు సావిత్రికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ డైరెక్టర్లు పరమేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి సరఫరా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర పెనుకొండ పట్టణంలోని బాబయ్య స్వామి వారి 750వ ఉరుసు మహోత్సవం సందర్భంగా వచ్చే భక్తదారులకు ఇబ్బంది కలగకుండా ఉచిత మంచి నీటి సరఫరా కేంద్రన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఉమర్ ఫరూఖ్ ఖాన్ వైస్ చైర్మన్ సునీల్ కుమార్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ మరియు కౌన్సిలర్లు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి, చంద్రబాబు తోనే సాధ్యం

విశాలాంధ్ర- అమడగూరు: మండల పరిధిలోని మహమ్మదాబాద్, జవకల, గ్రామ పంచాయతీలలో బుధవారం ఇదే కర్మం మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీరని అన్యాయానికి గురి చేస్తుందని, వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ఎండగడతామని, జగన్ రెడ్డి వికృత చేష్టల వల్లే రాష్ట్రం అభివృద్ధి కాలేదన్నారు. ఆరకర సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత కృష్ణారెడ్డి, ఐ టి డి పి సీనా, మాబు, నంజప్ప, డాక్టర్ రవి, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పురవీధుల్లో ఊరేగిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: ముక్కోటి ఏకాదశి వేడుకలు ముగిసిన తర్వాత బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఉదయం శ్రీవారి గరుడోత్సవాన్ని చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌదయ్య, భక్తులు, సభ్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు గరుడ వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను అమర్చి, వివిధ పూలమాలలతో చక్కగా అలంకరించిన పిదప, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీవారి గరుడోత్సవమునకు ఉభయ దాతలుగా కీర్తిశేషులు మోకా చిన్న వెంకటసుబ్బయ్య మనవడు ఎం. రాఘవేంద్ర రవితేజ-హైదరాబాద్ వారు వ్యవహరించారు. అనంతరం స్వామి వారిని పట్టణ పురవీధులలో సాంప్రదాయ పద్ధతిలో ఊరేగించారు. వందలాదిమంది భక్తాదులు తమ తమ వీధుల యందు స్వామివారిని దర్శించుకునీ, పూజలు చేశారు. ఈవో వెంకటేశులు చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌదయ్య ,సభ్యులు జగ్గా జయలక్ష్మి, సరస సౌందర్యల హరి, గిర్రాజు మహాలక్ష్మి, సత్రశాల సత్యనారాయణ, పురాళ్ల పద్మావతి, దాడి తోట సునీతతో పాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా కార్యదర్శిగా భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - హిందూపురం : భారతీయ జనతా పార్టీలో కొన్ని సంవత్సరాలుగా బిజెపిలో తనదైనశైలిలో నియోజకవర్గంలో మహిళలతో మమేకమై మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ యొక్క విధివిధానాలను, ప్రధాని చేస్తున్న అభివృద్ధిని తెలియజేస్తూ, ఎంతోమంది మహిళలను పార్టీలోకి భాగ్యలక్ష్మి తీసుకువచ్చింది. రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తూ, పార్టీలో తన బాధ్యతగా నిజాయితీగా పనిచేస్తున్నందున రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గుర్తించి, భాగ్యలక్ష్మి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా నియమించారు.

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలో స్థానిక వేమారెడ్డి సర్కిల్ నందు జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఇటీవల మాచర్ల, గుంటూరు సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష , వామపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాలు కాని ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఎవరిని రోడ్డు మీదకు రానివ్వకుండా జగన్మోహన్ రెడ్డి జీవో నెంబర్ ఒకటిని తీసుకువచ్చి ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నాడని ముఖ్యమంత్రి పై మండి పడ్డారు. అదేవిధంగా పాలిమర్ సంఘటనలో పదుల సంఖ్యలో విశాఖ ప్రజలు చనిపోయారని, అన్నమయ్య ప్రాజెక్టు పనులు సరిగ్గా చేయక పోవడంతో దాదాపు52 మంది చనిపోయారని, కరోన సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తిరుపతి రుయా హాస్పిటల్ లో 32 మంది చనిపోయారని,కరోనతో కదిరి ప్రభుత్వ హాస్పిటల్ లో8 మంది చనిపోయారని, కదిరి పట్టణంలో మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బిల్డింగు కూలి 7 మంది చనిపోయారని ఇలా ఈ మూడున్నర ఏళ్ల లో వందల మంది చనిపోయారని దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. టిడిపి అధికార ప్రతినిధి మనోహర్ నాయుడు తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు బాబ్జాన్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు గారికి వస్తున్న ప్రజాధరణ ఓర్చుకోలేక అర్ధరాత్రి వెడల్ చేసిన జీవో నెంబర్ ఒకటి తో ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్నారని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం పోలీసు భద్రతా వలయాల మధ్య కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రతిపక్ష వామపక్ష పార్టీల కార్యకలాపాలను బలవంతంగా నియంత్రించడానికి రోడ్షోలు బహిరంగ సభలపై నిషేధాన్ని విధిస్తున్నారని యదాపా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం కాబోతున్న తరుణంలో ఇలాంటి చీకటి జీవోలతో కట్టడి చేయాలని ప్రయత్నం చేస్తున్నారని దీనికి భయపడి సభలో సమావేశాలు పాదయాత్రలు ఆపమని కచ్చితంగా పాదయాత్ర చేసి ప్రజలు వ్యతిరేకిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేంత వరకు పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో పోరాడడానికి నాకు ఎంపీ సీట్లు అధికంగా వస్తే కేంద్ర ప్రభుత్వంతో మెడలో వంచి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా హామీలను తీసుకొస్తానని ప్రగల్బాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు దాదాపు 22 ఎంపీలను రాష్ట్ర ప్రజలు గెలిపించి అధికారంలోకి తీసుకు వస్తే ఈరోజు కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేయకుండా కేసులకు భయపడి ప్రత్యేక హెూదా ఊసే ఎత్తకుండా కేంద్రంతో భోజనాలు చేసి రాష్ట్రానికి వస్తున్నారని రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడగకూడదని ఈరోజు ప్రజాస్వామ్యాన్ని హక్కులను కాలరాస్తూ జీవో నెంబర్ ఒకటిని తీసుక వచ్చిన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక హెూదా కోసం బస్సు యాత్రను చేపడతామని ఇలాంటి ఎన్ని జీవోలు తెచ్చిన రాష్ట్ర ప్రజల కోసం ప్రత్యేక హెూదా కోసం రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను కచ్చితంగా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసాక్, కదిరప్ప,పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శిలు మనోహర్, ఆదెప్ప, ఇమ్రాన్, ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మధు నాయక్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అబ్దుల్లా, సిపిఎం నాయకులు జగన్మోహన్ ,రామ్మోహన్, నారాయణ,టిడిపి నాయకులు చంద్రశేఖర్, తేపల్లె మనోహర్, రాజేంద్ర నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాలగుంది రమణ, అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెనుకొండ : పెనుకొండ పట్టణం నందు బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో ప్రభుత్వము విడుదల చేసిన 1 జీవో ప్రతులను అంబేద్కర్ కూడలి నందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రతులను తగులబెట్టారు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రాత్రికి రాత్రే చీకటి జీవో 1ని విడుదల చేయడం వలన ప్రజాస్వామ్యానికే విఘాతము కలిగించే విధంగా ఉందని రోడ్లమీద ర్యాలీలు ధర్నాలు నిర్వహించకూడదని నిరసన తెలుపకూడదని జీవాలోనే పొందుపరిచారని వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్నదని కావున వెంటనే జీవోలను రద్దు పరచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వెంకటేశులు మండల కన్వీనర్ మల్లికార్జున , వెంకట లక్ష్మమ్మ, సోమందేపల్లి నాయకులు చాంద్ బాషా అల్లా బకాష్ ఏఐటీయూసీ నాయకులు వెంకటరాముడు,ఆటో యూనియన్ నాయకులు నరసింహులు, రామకృష్ణ, కమలేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్: ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల గూర్చి మాట్లాడేందుకు ప్రజా నాయకులు ఎక్కడైనా మాట్లాడే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాస్తూ నేటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీవో నెంబర్ వన్ ను విడుదల చేసిందని, ఆ ఉత్తర్వులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ పట్టణములోని అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం నిరసనలు తెలుపుతూ ప్రభుత్వ జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, నియోజకవర్గ కార్యదర్శి మధులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో తుగ్లక్ పరిపాలన మాదిరిగా జగన్ తుగ్ పరిపాలన నడిపించే విధంగా రాత్రికి రాత్రి జీవోలను తయారుచేసి, స్వేచ్ఛ భావా ప్రకటన భంగం కలిగించే విధంగా ఉందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య తోపాటు శివ, శ్రీధర్, శంకర్, ఆది, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయుట మా కర్తవ్యం

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పేదలకు సేవ చేయుటయే మా కర్తవ్యమని యువర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై కే శ్రీనివాసులు,సుంకు సుకుమార్ ,ఉపాధ్యక్షులు చాంద్ బాషా, కోశాధికారి రాధాకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా యువర్ ఫౌండేషన్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విశేష సేవలు అందించిన వారిని, నూతన కమిటీలో చేరిన వారందరినీ కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ 2015లో ఏర్పడిందని, నేటికీ ఎనిమిదవ వార్షికోత్సవమును నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నేత్రదానం ను స్వీకరించుటలో ఉమ్మడి జిల్లాలలోనే అత్యధిక నేత్రదాన స్వీకరణలో ముందు ఉండడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. విద్యా దానం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య, క్రీడా సామాగ్రి తో పాటు యూనిఫారం కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలా ప్రభాకర్,డాక్టర్ సుబ్బారావు, బండ్లపల్లి రంగనాథ్, కుమారస్వామి, జయంతి వినోద్, ఓవి ప్రసాదులు పాల్గొన్నారు . అనంతరం నూతన కమిటీగా అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, కార్యదర్శిగా సుంకు సుకుమార్, ఉపాధ్యక్షులుగా షీలా నాగేంద్ర, పిఆర్వోగా జయరాం, సహయ కార్య దర్శిగా బండి నాగేంద్ర, సభ్యులుగా నామాల శ్రీనివాసులు, పవన్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

విశాలాంధ్ర-రోద్దం: సత్యసాయి జిల్లా స్థానిక టీంబకుట కలెక్టివ్ సహకారంతో ప్రతిభ వికలాంగుల సంఘం కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ 214 జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతిభ వికలాంగుల డైరెక్టర్స్ జ్యోతి ప్రజ్వలన చేశారు వక్తులు భోగి జీవిత చరిత్ర గురించి తెలియజేశారు చూపు లేని వారికి ఇద్దరు వ్యక్తులకు బ్లైండ్ స్టిక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రతిభ వికలాంగుల అధ్యక్షులు నాగరాజు సీఈఓ నరసింహులు ప్రతిభ కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి సుబ్బరాయుడు రామగిరి చెన్నై కొత్తపల్లి రోద్దం మండలాలు చెందిన అంధులు పాల్గొన్నారు

అగళి : స్థానిక భవిత కేంద్రములో బుధవారం లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాహిమా సి డబ్ల్యు ఎస్ ఎన్ ఉపాధ్యా యులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిప్పేస్వామి గోవిందప్ప వర్మ అంగన్వాడీ కార్యకర్త శిల్ప విద్యార్థులు పాల్గొన్నారు

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

విశాలాంధ్ర-రొళ్ల: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న తెలిపారు మండల పరిధిలోని కొడగార్లగుట్ట కొడగార్లగుట్ట కాలనీ టీ.డీ పల్లి తదితర గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు వైకాపా ప్రభుత్వం నిత్యవసరకులు కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని ప్రజలకు వివరించారు తెదేపా సీనియర్ నాయకుడు మల్లికార్జున మాజీ సింగల్ విండో అధ్యక్షులు గురుమూర్తి నియో జకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ సిద్ధగంగప్ప తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మూర్తి తెదేపా మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి తెలుగు యువత అధ్యక్షుడు భరత్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసప్ప మాజీ డీలర్స్ నారాయణప్ప మారప్ప ఈరలింగప్ప తెదేపా నాయకులు నాగేంద్రప్ప గంగాధర్ రంగనాథప్ప రాజగోపాల్ లక్ష్మప్ప తిప్పన్న ఉమేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- పెనుకొండ : నియోజకవర్గానికి సంబంధించి 20 23 సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్ ను బుధవారం డీఎస్పి హుస్సేన్ పీరా గోరంట్ల సీఐ సుబ్బరాయుడు మరియు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు చేతుల మీదుగా డీఎస్పీ కార్యాలయం నందు ఆవిష్కరించారు సిపిఐ నాయకులు వెంకటేష్లు, మల్లికార్జున, రామకృష్ణ, వెంకట్రాముడు, సోమందేపల్లి మండల నాయకులు చాంద్ బాషా అల్లా బకాష్ తదితరులు,పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో విశాలాంధ్ర నూతల క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సత్యసాయి జిల్లా కార్యదర్శి సిపిఐ ఎం వేమయ్య యాదవ్ తాసిల్దార్ క్రాంతి కుమార్ ఎంపీడీవో రామా నాయక్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసాక్ ముబారక్ స్థానిక విశాలాంధ్ర విలేఖరి ఇమామ్ భాష సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ,జిల్లా కౌన్సిలర్ సభ్యులు హసన్ ,అశోక్ ,సహాయ మండల కార్యదర్శి సిద్దయ్య ,ఖాదర్ బాషా, హుస్సేన్ భాష, సత్యనారాయణ, రమేష్ ,ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు మహేంద్ర ,హరి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పేద ప్రజల సమస్యలకై పోరాడేదే విశాలాంధ్ర దినపత్రిక అని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తిప్పే నాయక్ తో పాటు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ ముసుగు మధు, పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, శివ తో పాటు శ్రీధర్, శంకర్, ఆది, చౌడప్ప లు2023 సంవత్సరపు క్యాలెండర్లను ఆవిష్కరించారు.

ఉపాధ్యాయురాలికి ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర లేపాక్షి: లేపాక్షి మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ అసిస్టెంట్గాపనిచేస్తున్న డి.రోస్మేర్సీరాణి మహాత్మాజ్యోతిబా పూలే పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిభాయి పూలే ఎక్స లెన్సు అవార్డు 2023కు ఎంపికైంది. అయితే ఇటీవల తిరుపతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా తెలంగాణా, పుదుచ్చేరి గవర్నర్ తమిళసైలి సౌందర్యరాజన్ చేతులు మీదుగా ఈమె అవార్డు అందుకున్నారు. పాఠశాలలో ఇన్నోవేటివ్ టీచింగ్, జాయ్ఫుల్ టీచింగ్, టిఎల్ఎం తదితర అంశాలపై అవార్డుకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. రోస్మేర్సీరాణిని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే గూర్చి మాట్లాడే అర్హత లేదు

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గూర్చి మాట్లాడే అర్హత స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి లేదని బిజెపి నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి ,తుంపర్తి పరమేష్, గో ట్లూరు చంద్ర, రాపటీ రాము, పోరాల్ల రహీం లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం గోనుగుంట్ల సూరి వ్యక్తిగత కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రాజకీయ ప్రస్తావం కన్నా, ముందు ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తెరగాలని తెలిపారు. ఇటీవలే ఎమ్మెల్యే కేతిరెడ్డి పట్టణంలోని రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదా అని ప్రశ్నించారు.

మాభూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-తనకల్లు : మా భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని మాకు స్వాధీనం చేయాలంటూ తబలం మండలం మొగల్ చెట్ల తండా నివాసులు బుధవారం జాతీయ రహదారిపై రాస్తారోకోతోపాటు తాసిల్దార్ మధు నాయక్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1988 సంవత్సరంలో 1175 1176 1179 1180 సర్వే నంబర్లలో 8 మంది ట్రావెల్స్ కి గవర్నమెంట్ దీపట్టాలు ఇవ్వడం జరిగిందని ఆ భూమిని ఉంగరాల ఇండ్లకు చెందిన వారు వారి కుటుంబీకులు కబ్జా చేసుకుని రిజిస్టర్ ఆఫీస్ నందు ఫోర్జరీ సంతకాలు చేసి మేము అమ్మినట్లు చూపి అన్ని తప్పుడు డాక్యుమెంట్లు రెడీ చేసుకున్నారని చర్యలు తీసుకోలేదన్నారు ఏపీ ఎస్టీ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేశామని రెవిన్యూ అధికారులు కూడా సర్వే చేసి మా భూమిని చూపించలేకపోతున్నారని రాజకీయ నాయకుల ఒత్తిడిల వల్లే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మా భూమిని మాకు అప్పగించకపోతే బంజారా ప్రజాప్రస్థాన కమిటీ హ్యూమన్ రైట్స్ తరఫున పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో బంజారా ప్రజాప్రస్థాన కమిటీ డివిజన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ వర్కింగ్ చైర్మన్ చంద్రశేఖర్ నాయక్ తోపాటు లక్ష్మీనారాయణ నాయక్ శంకర్ నాయక్ రాజు నాయక్ భగత్ గోపాల్ నాయక్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.